TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 87 | మంగళవారం 25-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## అధికారిక వాహనం వదిలిన మాజీ సిజెఐ గవాయ్

న్యూఢిల్లీ,నవంబరు 24:
సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేసారు. ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్ తాను వచ్చిన అధికారిక కారును కొత్త సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలివెళ్లినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. నిబంధనల ప్రకారం సీజేఐగా పదవీవిరమణ చేసిన అనంతరం మాజీ సీజేఐలు తాము ఉంటున్న అధికారిక నివాసాలను, సీజేఐకి ప్రభుత్వం ఇచ్చే ఇతర సౌకర్యాలను వీడాల్సి ఉంటుంది. అందులోభాగంగానే జస్టిస్ గవాయ్ కారును సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలివెళ్లినట్లు తెలుస్తోంది. అయితే జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే జస్టిస్ గవాయ్ కారును అక్కడే వదిలివేయడం గమనార్హం. ఈ ఏడాది మే 14వ తేదీన 52వ సీజేఐగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బి.ఆర్.గవాయ్ పదవీకాలం ముగియడంతో సోమవారం నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం చేశారు.

## పిల్లలకు చదువుతో పాటు నైతికి విలువలు

**- ఇంటినుంచే తల్లిదండ్రులు నేర్పాలి - విలువలు, విద్యా సదస్సులో మంత్రి లోకేశ్**

**విజయవాడ,నవంబరు 24:** బడిలో పిల్లలకు ఆట పాటలు చదువుతో పాటు నైతిక విలువలు అందించాలని విద్యాసశ్శాఖ మంత్రి లోకేశ్ సూచించారు. అప్పుడే వారి తెలివితేటలు రాణిస్తాయని అన్నారు. ఆటోమిక్ ఎనర్జీని విద్యుత్ తయారీకి వాడితే దేశం అంతా ఘనంగా వెలుగుతుందని.. అదే ఆటోమిక్ ఎనర్జీని బాంబు తయారీకి వాడితే హిరోషిమా నాగసాకిలా తయారవుతుందని అన్నారు. ప్రభుత్వం పుస్తకాలు రూపొందిస్తోందన్నారు. ఇంట్లో నుంచి మార్పు మొదలవ్వాలని.. తల్లిదండ్రులు ఈ బాధ్యత తీసుకోవాలని కోరారు. నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలువలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించామని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రభుత్వ వాహనం వాడలేదని.. సొంతంగానే తన ఫోన్ బిల్లు చెల్లిస్తున్నారని చెప్పుకొచ్చారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు.

## స్పెల్ బీపోటీల్లో మహర్షి విద్యాలయ విద్యార్థిని ప్రతిభ




బయ్యారం,తొవ్వ,నవంబర్ 24
బయ్యారం మండల కేంద్రానికి చెందిన హరిదస్యం మహతి (14) మహర్షి విద్యాలయంలో 9వ తరగతి చదువుతూ తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ చాటారు.అలాగే రాష్ట్ర స్థాయిలో నిర్వహించే స్పెల్ బీ పోటిల్లో కూడా ప్రతిభ చాటలని మహర్షి విద్యాలయ ప్రిన్సిపాల్,యాజమాన్యం,బాలిక తల్లిదండ్రులు సుదర్శన చార్యులు, పూర్ణిమ కళ్యాణి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని మహతిని అభినందించారు.

## మహిళల అభ్యున్నతి కి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత



కేసముద్రం,నవంబర్ 24,తొవ్వ
సోమవారం కల్వల గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణము,రేషన్ కార్డులు, ఇవే కాక మహిళలకు అన్ని ఒకే రకమైనటువంటి చీరలు కులమతాలకు అతీతంగా ఉండాలని మహిళలందరికీ ఒకే రకమైన చీరలు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అథార్టీ మెంబర్ రావుల మురళి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్,స్పెషల్ ఆఫీసర్ బండారు నరేందర్,బొడ్డు బిక్షం,కొమ్మాల జయేందర్,బొగ్గుల చంద్రం, గ్రామ సంఘ అధ్యక్షురాలు మాందాటి కళావతి,జల్లె రజిత, మూల లావణ్య, లింగాల కవిత,బోగోజు శిరీష,కూన పద్మ మహిళ డాక్టర్ సంఘం సభ్యులు ప్రమీల, కొమ్మాల పద్మ,గండి శ్రీదేవి సభ్యులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ సమస్యలు పరిష్కరించండి

**విద్యార్థుల సమస్యలను పరిష్కరించని జీసిడిఓ,ఎస్ఓ లపై విచారణ చేపట్టండి.**

**డిఎస్ఏ ఆధ్వర్యంలోస్థానిక ఏంఎల్ఏ మురళి నాయక్ కి వినతిపత్రంఅందచేత.**



కేసముద్రం,నవంబర్ 24,తొవ్వ
డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలోఈ రోజు కల్వల మోడల్ స్కూల్ అలాగే దాని హాస్టల్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు మురళీ నాయక్ కి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఏ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ దాదాపు యాభై మంది విద్యార్థినిలు ఉన్న హాస్టల్లో గత కొన్ని సంవత్సరాల నుండి వారికీ నాణ్యమైన భోజనం అందించడం లేదనీ, అలాగే వారికీ రక్షణ పరమైన సమస్యలు ఉన్నాయనీ, గతంలో స్థానిక ఏంఎల్ఏగా మీరు, జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను హెచ్చరించిన, స్థానిక మండల అధికారులు, రాజకీయ నాయకులకు విద్యార్థులు, విద్యార్థి సంఘంగా మేము వారి దృష్టికి తీసుకువచ్చిన ఆయా హాస్టల్లో పరిస్థితులు మెరుగుపడలేదనీ, వెంటనే తమరు విద్యార్థుల ఆరోగ్యం, రక్షణను దృష్టిలో పెట్టుకుని పౌష్టికమైన ఆహారం, స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం ఎత్తు పెంచి, చుట్టూ ఎత్తయిన గోడ నిర్మాణం చేపట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, రాత్రి సమయాలలో సెక్యూరిటీనీ బలోపేతం చేయాలనీ, అలాగే పాఠశాలకు గతంలో మీరు శంకుస్థాపన చేసిన వంటగది, డైనింగ్ హాల్ నిర్మాణాలను త్వరితగతిన నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే స్కూల్ లో నీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని, విద్యార్థుల నాణ్యమైన డిమాండ్లను ఎన్ని సార్లు మొర పెట్టుకున్న నెరవేర్చని జీసిడిఓ, ఎస్ఓలపై విచారణ చేపట్టి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ రాష్ట్ర నాయకులు భువన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మురళి నాయక్‌కి శుభాకాంక్షల వెల్లువ

**యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్**

కేసముద్రం,నవంబర్ 24,తొవ్వ:
ఇటీవల నూతనంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన భూక్య ఉమా మురళి నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిలు జిలుగుల భాస్కర్ యాదవ్,తోట అఖిల్ పటేల్,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు కోదండ పాణి,కాత్రేవుల హరి కృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లేపెల్లి మహేందర్ గౌడ్,ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్,యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య అరుణ్,పాల ముకేష్,బానోత్ అభిషేక్,తదితరులు ఉన్నారు.



# నేడు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాల పంపిణీ

## 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాలకు లబ్ది

**- అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నేరుగా పంపిణీ - ఇందిరమ్మ చీరల నాణ్యతపై సర్వత్రా హర్షం**

**- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి**



**హైదరాబాద్,నవంబర్24:** రాష్ట్రంలోని 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను రేపు పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరెల పంపిణీ పురోగతి, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వడ్డీలేని రుణాల పంపిణీ అంశంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సి.ఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడవ విడత వడ్డీ లేని రుణాలను 25 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాల మొత్తం నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నందున ఎవరెవరికి ఎంత మొత్తం అందిందో సభ్యులకు స్పష్టంగా తెలియ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమ అద్భుతంగా సాగుతోందని, ఈ చీరాల నాణ్యత, డిజైన్ల పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తమకి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం పట్ల రాష్ట్రం లోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన చీరాలను అందచేయడంతో పాటు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను కూడా అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని వేగవంతంగా పంపిణీ చేయడంపట్ల జిల్లా కలెక్టర్లను అభినందించారు. త్వరితగతిన ఈ చీరలను పూర్తిగా పంపిణీ చేయాలనీ ఆదేశించారు. రేపు, మంగళవారం అన్ని నియోజక వర్గాల్లో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల ఇంచార్జి మంత్రులు, జిల్లా నుండి ప్రాతినిధ్య వహించే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయడం జరిగిందని, ఈ స్కాలర్షిప్స్ లను సమర్థవంతంగా పంపిణీ చేయడాని మీ జిల్లాల్లో వెల్ఫేర్ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జ్యోతి బుద్ధా ప్రకాష్, హౌసింగ్ ఎం.డి గౌతమ్, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య, పంచాయితీ రాజ్ కమిషనర్ సృజన లు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

**కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తాం**

**42శాతం ఇవ్వకుండా దేశమంతా రాహుల్ ప్రయారం**

**రాహుల్ బిసి వ్యతిరేకతను ఢిల్లీలోనే ఎండగడతాం**

**వచ్చే పార్లమెంటులో దీనిపై రాహుల్ చర్చించాలి**

**బిఆర్ఎస్ నేతల సమావేశంలో కెటిఆర్ వెల్లడి**



**హైదరాబాద్,నవంబర్24:** బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బడ్జెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బడ్జెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు.

# బిహార్ అంతర్గత విభేదాలపై కాంగ్రెస్ కొరడా..

## ఏడుగురు నేతలపై వేటు




పాట్నా: బిహార్‌లో పార్టీ అంతర్గతం విభేదాలపై కాంగ్రెస్ కొరడా ఝులిపించింది. ఏడుగురు నేతలను ఆరేళ్ల పాటు పార్టీ నుంచి బిహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోమవారంనాడు బహిష్కరించింది. వారి పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం, క్రమశిక్షణను ఉల్లంఘించిన కారణంగా ఈ చర్య తీసుకున్నట్టు పేర్కొంది. బీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ కపిల్‌దేవ్ ప్రసాద్ యాదవ్ ఈ ఆదేశాలను జారీ చేశారు. పార్టీ మౌలిక సిద్ధాంతాలు, ప్రవర్తనా నియమావళికి భిన్నంగా ఈ నేతలు పార్టీ వెలుపల వేదికలపై తప్పుదారి పట్టించే ప్రకటనలు చేశారని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో బీపీసీసీ పేర్కొంది. పార్టీ నిర్ణయాలను పదేపదే పత్రికల్లోనూ, సామాజికమాధ్యమాల్లోనూ విమర్శించడం, టిక్కెట్లు అమ్ముకున్నారని ప్రచారం చేయడం పార్టీ ప్రతిష్టను దెబ్బతీసిందని తెలిపింది. పార్టీ పరిశీలకులు, ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ, ఏఐసీసీ సమీక్ష జరిపి, కేంద్ర పరిశీలకులు అవినాష్ పాండే సమ్మతితో పూర్తి పారదర్శకతంగా అభ్యర్థుల ఎంపిక జరిగిందని వివరించింది.

**బహిష్కరణ వేటు పడిన నేతలు వీరే**

కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరణ వేటు పడిన నేతల్లో కాంగ్రెస్ సేవా దళ్ మాజీ ఉపాధ్యక్షుడు ఆదిత్య పాశ్వాన్, బీపీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు షకీలుర్ రెహ్మాన్, కిసాన్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ శర్మ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాజ్ కుమార్ రాజన్, ఇతర వెనుకబడిన తరగతుల విభాగం మాజీ అధ్యక్షుడు కుందన్ గుప్తా, బంకా జిల్లా కాంగ్రెస్ కమిటీఅధ్యక్షురాలు కాంచన కుమారి, నలందా జిల్లాకు చెందిన రవి గోల్డెన్ ఉన్నారు.

# డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ

**పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు అందేల కృషి చేయాలి**

**డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్"**





**తొవ్వ, నర్సింహులపేట, నవంబర్. 24**
పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు అందించాలని అధికారులకు కార్యకర్తలకు డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డా. రామచంద్రు నాయక్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని అన్ని గ్రామాలకు 7080 చీరలు 679 గ్రామైక్య సంఘాలకు కలిపి రైతు వేదికలో ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ.... సంక్షేమ పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి ద్వారా పెట్రోల్ బంకులు, క్యాంటిన్లు, సోలార్ పవర్ ప్లాంట్ ల నిర్వహణ, ఆర్టీసీ బస్సులకు యజమానులు చేయడం, వంటి స్వయం ఉపాధి రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను చేరవేసేలా . మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. పేదలదరికి ప్రభుత్వ పథకాలు అందేలా లీడర్లు, అధికార యంత్రాంగంతో కలిసి పాటుపడాలన్నారు. పేద మహిళలందరికీ చీరలను అందించనున్నట్లు చెప్పారు.. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రమేష్ బాబు అధికారులు అకిల్ మహిళా సీఏలు ఎపివోలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంతో పాటు, పెద్దనాగారంలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఆర్ ఐ అఖిల్, మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, పి ఏ సి ఎస్ చైర్మన్ సంపేట రాము, వైస్ చైర్మన్ సంజీవరెడ్డి తోపాటు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర బేకరీ తయారీ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 24**
మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా పాత్రికేయుడు పోరండ్ల లక్ష్మణ్ నూతనంగా ఏర్పాటు చేసిన అక్షర బేకరీ తయారీ కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బేకరీ తయారు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుత సమాజంలో అన్ని శుభకార్యాలకు బేకరీ ఐటమ్స్ ఉపయోగిస్తున్నారని ఎలాంటి రసాయనాలు వాడకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరసమైన ధరలకు ప్రజలకు అందించాలని యజమానులకు సూచించారు. ప్రజలు వారికి తోడ్పాటున అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, జిల్లా నేత నాయిని సత్యపాల్ రెడ్డి, ఆదర్శ వైద్యుల సంఘం రాష్ట్ర నాయకులు ఆదూరి కళాధర్ రాజు, వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద్ రెడ్డి, స్థానిక నేతలు, జర్నలిస్టులు, ప్రొప్రైటర్ పూర్ణచందర్,ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**-సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న**






**బయ్యారం,తొవ్వ,నవంబర్ 24**
బయ్యారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి దేవేంద్ర చారికి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించారు.అనంతరం సిఐటియు మండల కో కన్వీనర్ అంగిరేకుల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ కార్మికులు రెక్కాడితే డొక్కాడని,పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన కార్మికులకు గత ఆరు నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని వాపోయారు. మధ్యాహ్న భోజన నిర్వహణకై కార్మికులు అప్పులు చేసి,వడ్డీలకు తెచ్చి నడిపించాల్సిన గత్యంతరం వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఒక గుడ్డు ధర ప్రభుత్వం 6 రూపాయాలు కేటాయిస్తే బయట మార్కెట్లో ఏడు రూపాయలు ఉన్నదని,నిత్యవసర సరుకుల ధరలు కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పి కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నాయన్నారు.నూతన చట్టాల పేరుతో నాలుగు లేబర్ కోడ్లను ఏర్పాటు చేసి కార్మిక హక్కులను కాలరాస్తుంన్నారని వారు ఎద్దేవ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు మూడువేల వేతనం ఇస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయలేదని వారు విమర్శించారు.ఇచ్చిన మెనూ ప్రకారం పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని. పెరిగిన గుడ్ల ధర కనుగుణంగా బిల్లులు చెల్లించాలని,ఉచిత గ్యాస్ ని అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 28,29 మరిపేడలో జరుగు సిఐటియు 4వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, యశోద,ఎన్.ఉపేంద్ర.ఎం. లక్ష్మి,బి.విజయ, కోటమ్మ,వెంకటమ్మ, సలీమా,సమ్మక్క,సునీత తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం చీరలు పొలాల్లో చీడపీడల బెదురుకు

**- ప్రజా ప్రభుత్వం చీరలు పండగలకు - మహిళల ప్రగతి తోనే దేశ ప్రగతి సాధ్యం**

**- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం - చీరల పంపిణీ సభలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**



**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 24**
గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు కేవలం పొలాల్లో చీడపీడల బెదురుకు మాత్రమే ఉపయోగపడ్డాయని ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు శుభకార్యాలు పండుగలకు ధరించిమహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా అందిస్తుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మయూరి మండల సమాఖ్య ఐకెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న చీరలను ఆయన మహిళలకు పంపిణీ చేశారు. ఐకెపి మండల సమాఖ్య అధ్యక్షురాలు సునీత అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి, డీసీఎం బట్టి విక్రమార్కలు కృషి చేస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సోలార్ ప్లాంట్లు, ఐకెపి కొనుగోలు సెంటర్లు, విద్యార్థులకు యూనిఫాం తయారీ, ఇలా అనేక పథకాలను వారికి అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా త్వరలోనే నాలుగు కోట్లతో విశ్రాంతిభవనం పునర్నిర్మాణంతోపాటు షాపింగ్ కాంప్లెక్స్, 24 కోట్లతో మండల కేంద్రంలో ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, గ్రంథాలయ భవనం, తోపాటు మండల కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఐటీడీఏలో ఆలేరు నుంచి తారా సింగ్ భావి వరకు రోడ్డు పునర్నిర్మాణం 18 కోట్లతో చేపడతామన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం వెంట ప్రజలు ఉండాలని రానున్న స్థానిక సంస్థలలో పార్టీ కోసం శ్రమించి ప్రజల కోసం పనిచేసే నేతలకు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జినుగా మరియన్న, తహసిల్దార్ చందా నరేష్, డిపిఎం శ్రీకాంత్, ఏపిఎం పరుచూరి నరేంద్ర కుమార్, మహిళా సమాఖ్య కార్యదర్శి రజిత, కోశాధికారి ఆరిఫా, సీసీలు ఓరుగంటి సోమయ్య, బొడ్డు పుల్లయ్య, గుగులోతు వెంకన్న, పద్మ, అకౌంటెంట్ పుష్పలత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ల యాదవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, జిల్లా నాయకులు నాయని సత్యపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు మహిళా సంఘాలు తదితరులున్నారు.

## అక్షర బేకరీ తయారీ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 24**
మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా పాత్రికేయుడు పోరండ్ల లక్ష్మణ్ నూతనంగా ఏర్పాటు చేసిన అక్షర బేకరీ తయారీ కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బేకరీ తయారు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుత సమాజంలో అన్ని శుభకార్యాలకు బేకరీ ఐటమ్స్ ఉపయోగిస్తున్నారని ఎలాంటి రసాయనాలు వాడకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరసమైన ధరలకు ప్రజలకు అందించాలని యజమానులకు సూచించారు. ప్రజలు వారికి తోడ్పాటున అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, జిల్లా నేత నాయిని సత్యపాల్ రెడ్డి, ఆదర్శ వైద్యుల సంఘం రాష్ట్ర నాయకులు ఆదూరి కళాధర్ రాజు, వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద్ రెడ్డి, స్థానిక నేతలు, జర్నలిస్టులు, ప్రొప్రైటర్ పూర్ణచందర్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ జిల్లా నూతన సారధికి శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి




**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 24**
కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎంపికైన మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తో కలిసిసోమవారం జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లోని ఆమె స్వగృహంలో పూల బొకే అందించి శాలువాతో సత్కరించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రియాశీల రాజకీయాల్లో గత రెండు దశాబ్దాలకు పైగా పార్టీ శ్రేణులకు సేవలు అందిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఉమా మురళి నాయక్ కు జిల్లా అధ్యక్ష పదవి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

ఆమె నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ గోగులమల్లయ్య యాదవ్, మండల అధికార ప్రతినిధి మట్ట వెంకటరెడ్డి, యువజన నాయకులు పెరుమాండ్ల జగన్ గౌడ్, మహిళా నాయకురాలు హెచ్ అలివేలు తదితరులున్నారు.


## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

**యాదాద్రి జిల్లా :వలిగొండ తొవ్వ ప్రతినిధి: నవంబర్ 24**
తనకు సర్పంచ్‌గా అవకాశం ఇచ్చి గెలిపిస్తే అరూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, తనకు మద్దతునిచ్చి ఆశీర్వదించాలని అరూరు గ్రామానికి చెందిన, ఎంసీఏ ,బీఈడీ చదివిన విద్యావంతుడు, యువకుడు పోలేపాక కుమారస్వామి గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కష్టాలు తెలుసు అని ,ఆ కష్టాలు తీర్చడానికి మీ ముందుకు వస్తున్నానని



తెలిపారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కొరకు కృషి చేస్తామని అన్నారు. అరూర్ గ్రామం ఎస్సీ జనరల్ అయినందున తనకు అవకాశం కల్పించాలని కోరారు. గ్రామానికి సేవ చేస్తూ కన్న ఊరు రుణాన్ని తీర్చుకుంటానని తెలిపారు.

## తాళం వేసిన ఇళ్లలో చోరీకి పాల్పడిన దొంగలు



**కేసముద్రం,నవంబర్ 24**
తొవ్వ:కేసముద్రం మండల పరిధి లోని అమీనాపురం గ్రామంలో ఆదివారం రాత్రి బట్టు సుధాకర్ (35),వేలుపు గొండ ఎలియ(48) లు అనే ఇద్దరు వ్యక్తుల ఇండ్లలో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి చోరికి పాల్పడినారు. బంగారం, వెండి,నగదు 10,000 రూపాయాలు దొంగ తనం చేసారు అని పోయిన ఆభరణాలు నగదు అన్ని 1,12,000 ( ఒక లక్ష పన్నెండు వేల రూపాయాలు ) ఉంటాయని పిర్యాదుల దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కేసముద్రం ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**బిఆర్ఎస్ పార్టీ మంచాలమండల అధ్యక్షుడు చీరాల రమేష్**



**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 24** ఎన్నికలకు సిద్ధం కావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్ అన్నారు దండేటి కార్ సర్పంజి ఫంక్షన్ హాల్లో మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ తొందర్లోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న తరుణంలో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం ఏర్పడిందని అన్నారు రాబోవు సర్పంచ్ ఎన్నికల్లో మంచాల మండలంలో అత్యధిక స్థానాలు గెలవాలని సూచించడం జరిగింది రెండు సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో జరిగిన వైఫల్యాలను ప్రతి ఇంటికి గడపగడపకు వివరించాలని సూచించారు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సమరం లో దెబ్బ కొట్టాలని బిఆర్ఎస్ తో కలిసి వచ్చే అన్ని శక్తులను కలుపుకొని ముందుకు పోవాలని సూచించారు రేపటి నుండి ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ సమావేశాలు నిర్వహించుకోవాలని అందరూ కష్టపడి పార్టీ అభ్యర్థిని గెలిపించు కోవాలని అన్నారూ. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్ నాయక్ ,pacs మాజీ చైర్మన్ బస్సు పుల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్, బద్రీ నాథ్,జంబుల కిషన్ రెడ్డి ,చింద్దం రఘుపతి, నారి యాదయ్య, రఘు నాయక్, రాజు నాయక్ ,హరి ప్రసాద్, ప్రకాష్ రెడ్డి, ఆకారపు కృష్ణ,సదానందం గౌడ్, మొగిలి వెంకటేశ్, అమరేందర్ రెడ్డి, బత్తుల కిషన్ రెడ్డి, బొట్టు ప్రవీణ్, దిలీప్ రెడ్డి, అనిల్ నాయక్, శంకర్,జగదీష్, విజయ్, చంద్రమ్మ, సాగర్, లాలూ, శ్రీను, రాజు, నవాజ్, బొట్టు రమేష్ సపావట్ చిన్న తదిదరులు పాల్గొన్నారు.


# ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ పై అవగాహన సదస్సు

**-మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్**




**బయ్యారం,తోవ్వ,నవంబర్ 24** మండలంలో ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ పై అవగాహన సదస్సు సోమవారం మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ దీపిక, మండల విద్యాధికారి దేవేంద్ర చారి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2025-26సంవత్సరానికి సంబంధించి ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు స్కాలర్షిప్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేయించాలని పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు శుక్రవారం సూచించారు. షెడ్యూల్డ్ కులానికి చెందిన 5 నుండి 10 తరగతి చదువుచున్న విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5-8వ తరగతి వారికి రెండు లక్షలు,9-10 వ తరగతి వారికి రెండు లక్షల యాభై వేలు ఉండాలన్నారు.దరఖాస్తుదారులు సమర్పించవలసిన ధ్రువ పత్రాలు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవపత్రం,స్టడీ కండక్ట్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,బ్యాంక్ అకౌంట్ దరఖాస్తు చేసుకునే వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు,పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



**దుగ్గొండి, సెప్టెంబర్ 24 తొవ్వ న్యూస్:** దుగ్గొండిమండలంబల్వంతపురం గ్రామానికి చెందిన కొత్తెపెల్లి సుశీల , ఐలయ్యదంపతుల కుమారుడు ప్రశాంత్ ,సిరి చందన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షులు నెదురు రాజేందర్,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ చెల్పూరి రాజు,పొదిల్లా రాంచందర్, ప్రధానకార్యదర్శులు కాథరబాజీచిరంజీవి, కొండపాకమధు, సూత్రపుసరిత, తాళ్లపెల్లిరాము, పొగాకువిఘ్నేష్, సకినాల నరేష్,కడివేండి లింగాచారి, గోరైదూడాలు,ముప్పారపు జగదీష్, బుస్సరి నరేష్,బానోత్రమేష్,పల్లకొండ శ్రీను,తిక్క పవన్,బూర్గుల మల్లారావు, బూర్గుల చిరంజీవి, బూర్గులమల్లారావుచిన్న,కొనకటిశేఖర్,అనుములది లీప్ ,సకినాల అఖిల్,కొత్తపెల్లి రాజు మరియుతదితరులుపాల్గొన్నారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా 18 సంవత్సరాల

# దాటిన ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలి

**మేనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి**

**పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు**



**నర్సంపేట, నవంబర్ 24, తొవ్వ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వముఇందిరమ్మ పేరు మీద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేస్తున్నది, ఇది కేవలం మహిళ స్వయం సహాయక గ్రూపులలోసభ్యులుగా ఉన్న మహిళలకు మాత్రమే చీరలు అందిస్తున్నది. గతంలో కేసీఆర్ప్రభుత్వం 18సంవత్సరాలు నిండిన మహిళకు ఆంక్షలు లేకుండా ప్రతి సంవత్సరము బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టింది.

కాంగ్రెస్ ప్రభుత్వము అనేక ఆంక్షలతో మహిళల అందరికీ చీరలు ఇవ్వడం లేదు, రెండుసార్లు మహిళలకు బతుకమ్మపండుగకు ఇవ్వాల్సిన చీరలు కూడా ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకుముందు మ్యానిఫెస్టోలో మహిళలకు మహాలక్ష్మి పథకం పేరు మీద అనేక రకాలైన హామీలు ఇచ్చింది ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తామని, ప్రతి విద్యార్థినికి స్కూటీ ఇస్తామని చెప్పి మహిళల చేత ఎన్నికలలో ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు పూర్తి అయిన మహిళలకు ఇచ్చిన హామీని ఒకటి కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదు.కుటుంబంలో ఇద్దరికీ అవ్వ ,తాతలకు మరియు అత్త, కోడలుకు ఇలా ఎంతమంది మహిళలు ఉంటే అంతమందికి 2500 పెన్షన్ తోపాటు వృద్ధులకు 4వేల పెన్షన్ ఇస్తానని బూటకపు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, కళ్యాణ లక్ష్మి పథకంలో 1 లక్ష రూపాయల తోపాటు తులం బంగారం ఇస్తామని కూడా హామీ ఇచ్చింది నేడు కేవలం కొన్ని హామీలు మాత్రమే నెరవేర్చిచేతులు దులుపుకుంటుంది. మహిళలకుమేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్పార్టీరెండు సంవత్సరాలు పూర్తి అయిన ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థలఎన్నికలలో మహిళలంతా కలిసి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కోరారు.

## దశదిన కర్మలకు బియ్యం వితరణ



**తొవ్వ, గార్ల నవంబర్ 24** ఇటీవల అకాల మరణం చెందిన గార్ల మండల పుట్టకోట బజారు నివాసి మాద సత్యనారాయణ దశదినకర్మల గాను 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకుమాజీ సర్పంచ్, బి అర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ అందించారు. అనంతరం వారి చిత్ర పాటనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి అర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పానుగంటి రాధా కృష్ణ, మాజీ ఎంపిటీసీ శీలంశెట్టి రమేష్, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మౌలానా మేస్త్రి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి. సక్రు, బి అర్ ఎస్ మండల నాయకులు తాళ్లూరి శ్రీను, టైల్స్ యాకూబ్ పాషా, అనిల్ బండారు వెంకట్, షఫీ యుద్దీన్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగరు ,బిపి పరీక్షలు





**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :నవంబర్ 24** రామన్నపేట బస్ స్టాండ్ లో సోమవారం ఉదయం 9 గంటలకు లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట ఆధ్వర్యంలో బీపీ మరియు డయాబెటిక్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో దాదాపుగా 100 మందికి రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించారు. అందరికీ అందే విధంగా మరొక రోజు క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ డయాబెటిక్ క్యాంపుకు లో లైన్స్ క్లబ్ రామన్నపేట అధ్యక్షులు లయన్స్ గాలయ్య బోయ, కార్యదర్శి లయన్స్ డాక్టర్ భాస్కర రావు పనకంటి , గోవర్ధన చారి , సూర్యనారాయణ, బొడ్డు వెంకటేశం, గుత్త నరసింహారెడ్డి, సురేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీసీసీ అధ్యక్షురాలిని కలిసిన బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు



**బయ్యారం,నవంబర్ 24** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డాక్టర్ భూక్యా ఉమా మురళి నాయక్ ని నియమించిన సంగతి తెలిసిందే. దీంతో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పార్టీని మునుముందు రోజుల్లో పెద్ద ఎత్తున బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతూ జిల్లా ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని మూల మధుకర్ రెడ్డి కోరారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,తిరుమల చంద్రారెడ్డి,రాస మల్ల నాగేశ్వరావు, తమ్మిశెట్టి వెంకటపతి, వీరబోయిన సంపత్, పగడాల శ్రీనివాస్,ఏనుగుల రాకేష్, ఎస్కే బాషా,చెరుకుపల్లి నరసయ్య పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి



**నెక్కొండ, నవంబర్ 24, తొవ్వ** నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ , అనూష నానమ్మ నాయిని మల్లమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,జిల్లా నాయకులు గుడిపూడి రాధ కృష్ణ,ఆబోతు రాజు,యాక సాయన్న, అచ్చ దయాకర్, తాళ్లపెల్లిరాము,కొంకిస విఘ్నేష్, జూలూరి మనీష్,బానోత్ రమేష్,మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల గృహాల లక్ష్యం

**ఆదిలాబాద్‌లో ఇందిరమ్మ ఇంటి ప్రారంభం**

**పేదల గృహ కల నెరవేర్చాలని మంత్రి జూపల్లి స్పష్టం**

**ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు రుణ సాయంపై భరోసా**



**ఆదిలాబాద్, 24 నవంబర్:** ఆదిలాబాద్ జిల్లా అనుకుంట కాలనీ బంగారి గూడలో బాస గంగమ్మ-రమేష్ దంపతులు నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని మంత్రి అన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇళ్లు పూర్తి చేసుకోలేని లబ్ధిదారులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో రుణ సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్ల వ్యయంతో మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని జూపల్లి పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం సురక్షితమైన గృహాన్ని పొందాలి అన్నదే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్రమైన విమర్శలు గుప్పించారు. తులం బంగారం, రూ.4 వేల పెన్షన్ అంటూ మాటల దండలు వేసే బీఆర్ఎస్ నాయకులు, తమ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల భారం కిందకి నెట్టేశారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి వంటి అంశాల్లో ప్రజలను మోసపెట్టిందీ గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి మండిపడ్డారు. "ప్రజలకు బాకీ పడ్డది ఎవరో చెప్పాలంటే అదే బీఆర్ఎస్ ప్రభుత్వం" అని జూపల్లి వ్యాఖ్యానించారు. జిల్లాలోని బీజేపీ ప్రజాప్రతినిధులను ఉద్దేశించి కూడా జూపల్లి స్పందించారు. వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తీసుకురావడంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. బిహార్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లే తెలంగాణకు కూడా కేంద్రం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదల గృహ కలలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

# ధర్మేంద్ర మరణంపై ప్రధాని మోదీ సంతాపం

**భారత సినిమా రంగంలో ఓ యుగానికి తెరపడిందని ప్రధాని వ్యాఖ్య**

**విభిన్న పాత్రలతో కోట్ల మంది హృదయాలను గెలుచుకున్న నటుడు ధర్మేంద్ర**

**కుటుంబ సభ్యులు, అభిమానులకు మోదీ ప్రగాఢ సానుభూతి**



**న్యూఢిల్లీ, 24 నవంబర్ :** భారత సినీ రంగం దిగ్గజ నటుడు ధర్మేంద్ర మరణంపై ప్రధాని నరేంద్రమోదీ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ధర్మేంద్ర వెళ్లిపోవడం భారత సినిమా చరిత్రలో ఒక యుగానికి ముగింపు అని ప్రధాని పేర్కొన్నారు. విభిన్న తరహా పాత్రలను సహజంగా పోషించి కోట్లది మంది అభిమానులను సంపాదించిన విభిన్న ప్రతిభాశాలి ధర్మేంద్రను మోదీ గుర్తుచేశారు. ఆయన పోషించిన ప్రతి పాత్రలోని ఆకర్షణ, భావోద్వేగం, లోతైన నటన ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయిందని పేర్కొన్నారు. తన సరళత, వినయం, వేదుకరమైన వ్యక్తిత్వంతో కూడా ధర్మేంద్ర ప్రజల అభిమానాన్ని పొందారని ప్రధాని తెలిపారు. ఈ కఠిన సమయంలో ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "ఓం శాంతి," అంటూ ధర్మేంద్రకు ప్రధాని నివాళులు అర్పించారు.

# మ్యాజిక్ డ్రెయిన్ వ్యవస్థను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**గ్రామీణ మురుగునీటి సమస్యలకు తక్కువ ఖర్చుతో సమగ్ర పరిష్కారం**

**మూడు రోజుల్లో పూర్తైన పనులను ప్రశంసించిన ఉప ముఖ్యమంత్రి**

**రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ అమలుకు ఆదేశాలు**



**ఐ.ఎస్. జగన్నాథపురం, 24 నవంబర్ :** ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రెయిన్ నిర్మాణంలో ఉపయోగించిన మూడు స్థాయి రాళ్ల ఫిల్టర్ వ్యవస్థ, నీరు నేలలోకి ఎలా జొరుగు తుందన్న విషయాలను అధికారుల నుంచి విశదీకరించుకున్నారు. డ్రెయిన్ నాణ్యతను తనిఖీ చేసేందుకు పక్క ఇళ్లలోని ఒక బిందె నీటిని వంపించి వ్యవస్థ పని తీరు పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేవలం మూడు రోజుల్లో రూ.77,173 వ్యయంతో ఈ డ్రెయిన్ నిర్మాణం పూర్తైనట్లు అధికారులు పవన్ కళ్యాణ్‌కి వివరించారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ గ్రామాల్లో మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు తీసుకొచ్చిన ఈ కొత్త విధానంపై ఉప ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ డ్రెయిన్ వ్యవస్థ దుర్వాసనలు తగ్గించడం, దోమల పెరుగుదలను నిరోధించడం, రోడ్లపై నీరు నిల్వ కాకుండా చేయడం, మురుగునీరు నేలలోకి ఇంకి భూగర్భ జలాలను పెంచడం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉందని స్థానిక అధికారులు చెప్పారు. సాంప్రదాయ సిమెంట్ డ్రెయిన్ నిర్మించేందుకు ఒక్క కిలోమీటరుకు సుమారు యాభై లక్షలు ఖర్చు అవుతుండగా, మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణానికి కేవలం ఏడు లక్షల యాభై వేల రూపాయల వ్యయం మాత్రమే అవుతుందని, ఇది ప్రజా ధనాన్ని ఆదా చేసే వినూత్న వ్యవస్థ అని ఉప ముఖ్యమంత్రి అభినందించారు. నందిగామ సోమవరం ప్రాంతంలో విజయవంతమైన పైలట్ ప్రాజెక్ట్ తరువాత రాష్ట్రవ్యాప్తంగా 106 గ్రామాల్లో ఈ విధానం అమలు అవుతుండటం గమనార్హమని ఆయన పేర్కొన్నారు. ఐ.ఎస్. జగన్నాథపురం పుణ్యక్షేత్రంగా ఉండడంతో ఇక్కడి పనులను ప్రాధాన్యంగా పూర్తి చేశామని అధికారులు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఈ మ్యాజిక్ డ్రెయిన్ వ్యవస్థను ఇక్కడ మాత్రమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఇతర గ్రామాల్లో కూడా దశలవారీగా అమలు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ విధానం ఎంతో ఉపయోగకరమని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నాణ్యతతో కూడిన పనుల ద్వారా నెరవేర్చాలని ఆయన స్పష్టం చేశారు.

# ఎంజేపీ గురుకులంలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు




**మొయినాబాద్, నవంబర్ 24** మొయినాబాద్ బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల, మొయినాబాద్ బాలుర, పాఠశాల కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పాలకుడు,కిరణ్ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన భాగంగా ముఖ్య అతిథిగా గురుకుల ప్రిన్సిపాల్ జంగం నరేష్, హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు తప్పకుండా ప్రతిరోజు కొంత సమయం పుస్తక పఠనం కోసం కేటాయించాలని దీని ద్వారా మన చదువుకు నిత్య జీవితానికి, వ్యక్తి గత అంశాలకు ఉపయోగపడే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చని , జ్ఞానమును,విజ్ఞానమును పుస్తక పఠనం చేయడం వలన ఎన్నో కొత్త అంశాలు తెలుసుకోవచ్చని గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ లింగస్వామి, వార్డెన్ రాజేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**ప్రతీ పని,ప్రతీ పథకానికి మహిళల పేరు మీదనే అమలు.**

**కోటి మంది మహిళలకు ఒకే రకమైన చీరలు.**

**18ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకు చీరలు పంపిణీ చేయాలి.**

**మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత..**

**మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుంది.**

**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలను అందిస్తుంది..**



**కేసముద్రం,నవంబర్ 24,తొవ్వ:** మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ అన్నారు.నేడు కేసముద్రం పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో కేసముద్రం మండల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"మురళీ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారుసోలార్ ప్లాంట్లు,పెట్రోల్ పంపులు ఆగ్రో రంగాలలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా"మురళీ నాయక్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టి బొమ్మలకు కట్టే వారన్నారు.మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈసారి నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. మహిళల సామాజిక-ఆర్థిక శక్తివంతత కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకువస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం సుసంపన్నమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళలు విద్య, ఉపాధి,వ్యాపార రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అవసరమైన సదుపాయాలన్నీ అందిస్తున్నదని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టితో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని తెలిపారు.ఈ చీరల పంపిణీ కేవలం ఒక పథకం మాత్రమే కాదు, మహిళల పట్ల ప్రభుత్వ మనసులోని గౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,ఆర్టీవో నెంబర్ రావుల మురళీ,మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్,ఎమ్మార్వో, ఎంపీడీవో,ఏవో,జిల్లా నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికుల జీతాలు 13 నెలలుగా పెండింగ్

**ప్రభుత్వం వెంటనే చెల్లించాలంటూ హరీశ్ రావు డిమాండ్**

**"కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం" అన్న వాగ్దానం ఎక్కడ?**

**కార్మికుల అరుపులు వినాలని ప్రభుత్వంపై హెచ్చరిక**

**బకాయిల చెల్లింపులో జాప్యం మహిళలపై భారమని విమర్శ**




**హైదరాబాద్, 24 నవంబర్** మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు 13 నెలలుగా జీతాలు, బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం "కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం" అంటూ ఇచ్చిన హామీ ఇప్పటికీ మాటలకే పరిమితమైందని ఆయన విమర్శించారు. మొత్తానికి జీవనోపాధి కోసం పనిచేస్తున్న మహిళా కార్మికులు ఇప్పుడు "అప్పుల పాలయ్యాంమొర్రో" అంటూ బాధలు వెల్లగక్కుతున్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. పేద కుటుంబాలకు చెందిన ఈ కార్మికుల జీతాలు నెల తరబడి నిలిపివేయడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది పాఠశాల విద్యార్థుల కోసం అత్యంత కీలకమైనదని, ఈ పథకాన్ని ముందుకు నడిపే మహిళలకు కనీస గౌరవం, ఆర్థిక భరోసా కూడా ఇవ్వని ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు మండిపడ్డారు. బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇకపై ఇలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ముందు డిమాండ్ చేశారు.

## విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమావేశం జూనియర్ అసిస్టెంట్‌గా చుక్కా భాస్కర్

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి నవంబర్ 24**

రామన్నపేట ఈఆర్వో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ %d% ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం చౌటుప్పల్ సబ్ డివిజన్ లీడర్ చుక్క భాస్కర్ ని రామన్నపేట సెక్రన్ లీడర్ కొమ్ము సైదులు ఆధ్వర్యంలోరామన్నపేట ఈఆర్వో లో జూనియర్ అసిస్టెంట్ గా జాయిన్ చేశారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దొడ్డి యాదగిరి, సెక్రటరీ బోయ మల్లేష్, ఆర్గనైసింగ్ సెక్రటరీ, జైపాల్ ,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ కట్ట కృష్ణవేణి, గోపాల్, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు చింతపల్లి సూర్యనారాయణ, సెక్రటరీ ముత్యాల బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ బోదుల జంగయ్య, అడిషనల్ సెక్రటరీ నర్సింహా, కోశాధికారి మచ్చ లింగం, రామన్నపేట సబ్ డివిజన్ లీడర్ దేశాపాక అశోక్, వలిగొండ సెక్షన్ లీడర్ దొడ్డి అశోక్ కుమార్, నారాయణపూర్ సెక్షన్ లీడర్ ఈసం శ్రీను, పోచంపల్లి సెక్షన్ లీడర్ దేశాపాక బాబు, జిల్లా, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



# నిరాడంబర సేవకు ప్రతిరూపం...

**నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి**

**పుట్టినరోజును సేవా దినంగా...**

**దేవా సామాజిక సేవా బృందానికి 10వేల విరాళం**

**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి, నవంబర్ 24 :**
సేవ అంటే ఏమిటో తన జీవన విధానంతో నిరూపిస్తున్న పేరు పద్మావతి. చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఆమె, వృత్తి బాధ్యతలకు మాత్రమే కాకుండా సామాజిక సేవకు కూడా ప్రత్యేక స్థానం ఇచ్చుకున్నారు. ప్రతి నెలా ఒక సేవా కార్యక్రమం నిర్వహించడం ఆమెకు ఓ నిబద్ధతగా మారింది. ఇతరులకు చేయూతనివ్వడం తనకు ఆత్మసంతృప్తి అని భావిస్తారు. ఈ సేవా పంథాను కొనసాగిస్తూ, సోమవారం తన పుట్టినరోజును ప్రత్యేకంగా సేవా దినోత్సవంగా ఆచరించారు. సిబ్బంది, ఆత్మీయుల సమక్షంలో సాధారణంగా కేక్ కట్ చేసి, అనంతరం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా అనకాపల్లి కేంద్రంగా పనిచేస్తూ అనాథ శవాలకు అంతిమ సంస్కారాలు, నిరుపేదలకు సహాయం, ఆశ్రయం కోల్పోయిన వారికి తోడ్పాటు అందిస్తున్న దేవా సామాజిక సేవా సమితికి ఆమె ?10,000 విరాళాన్ని అందజేశారు. వారి సేవలను ప్రశంసిస్తూ దేవా బృంద సభ్యులకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, సమాజానికి తిరిగి ఏదైనా చేయగల సామర్థ్యం మనలో ఉన్నప్పుడు, అది చేయడమే నిజమైన ఆనందమన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సేవను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. తాను కూడా ప్రతినెలా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. అనంతరం ఆమె ఆసుపత్రిలో రోగులను పరామర్శించి, పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేస్తూ మానవీయతను చాటుకున్నారు. పద్మావతి సేవా నిబద్ధత పట్ల ఆసుపత్రి అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పుట్టినరోజునే సేవా దినంగా మార్చడం ద్వారా ఆమె చూపించిన సామాజిక బాధ్యత అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో దేవ సామాజిక



సేవ బృందం సభ్యుడు తరుణ్ దేవా, ఇతర సభ్యులు, చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొని ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల రద్దు అప్రజాస్వామ్యం

**కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు టీడబ్ల్యూజేఎఫ్, హెచ్ యూజే ధర్నా**

**చట్టాల పునరుద్ధరణ చేసేవరకు పోరుబాట: ఫెడరేషన్ నాయకులు రాంచందర్ బసవపున్నయ్య**




**వరంగల్, నవంబర్24, తొవ్వ న్యూస్:**
కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకునేంతవరకు కార్మికులు, జర్నలిస్టులు పోరాటం చేయాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ విద్యానగర్? లోని కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యుజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యుజే) ఆధ్వర్యంలో కార్మిక చట్టాల రద్దుకు వ్యతిరేకంగా జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, జర్నలిస్టుల ఐక్యత జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. దాదాపు రెండు గంటలపాటు ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఫెడరేషన్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ పి. రాంచందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను గాలికొదిలేసి కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్రం వ్యవరిస్తున్నదన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేయడం అన్యాయమని చెప్పారు. వెంటనే లేబర్ కోడ్ల నోటిఫికేషన్? ను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ... ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను రద్దుచేయడాన్ని ఖండించారు. ఇప్పటికే అనేక సమస్యలతో జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారీ, కొత్త లేబర్ కోడ్లతో సమస్యలు జఠిలమవుతాయని అన్నారు. జర్నలిస్టులు ఇప్పటికే కోడ్లు విఘాతంగా మారాయని వ్యాఖ్యానించారు. ధర్నా అనంతరం సెంట్రల్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ బిశ్వ భూషణ్ పృష్టికి ఫెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.

**కార్మికులకు జీవన్మరణ సమస్య: జె వెంకటేష్**

జర్నలిస్టులనుద్దేశించి కార్మిక సంఘం నేత జె వెంకటేష్ మాట్లాడుతూ.. కార్మిక చట్టాలు స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఉన్నాయని గుర్తు చేశారు. కొత్త లేబర్ కోడ్లను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలను నిర్ణయించే అధికారం యాజమానులు, ప్రభుత్వాల చేతుల్లో లేబర్కోడ్ ద్వారా పెట్టారని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలు కూడా ఇవ్వకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడున్న 8 పనిగంటల పనివిధానం పోయి 12 నుంచి 16 గంటల వరకు పెరుగుతుందని వివరించారు. ఓవర్టైమ్ నిబంధనలు రూపొందించలేదని చెప్పారు. ఉద్యోగ భద్రతకు గ్యారంటీ లేదని చెప్పారు. ఈఎస్ఐ, పీఎఫ్ నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం చేతులేత్తేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రభాకర్, గుడిగ రఘు, బి. రాజశేఖర్, జి. మాణిక్ ప్రభు, కార్యదర్శులు ఈ చంద్రశేఖర్, గండ్ర నవీన్, దామోదర్, కార్యవర్గ సభ్యులు మణిమాల, హరిప్రసాద్, మేకల కృష్ణ, మధుకర్, రమేష్, సైదులు, హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి. జగదీశ్వర్, హెచ్ యూజే నాయకులు లలిత, రమాదేవి, రత్నాకర్, తలారీ శ్రీనివాసరావు, జీవన్ రెడ్డి, రమేష్, కాలేబు, సర్వేశ్వర్ రావు, బ్రహ్మం, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సహాయ కార్మిక అధికారి

**- లబ్ధిదారుని దరఖాస్తు పంపేందుకు లంచం డిమాండ్ - రూ.15 వేల స్వీకరించే సమయంలో రంగెహస్తం**

**- ఫిర్యాదుదారుల వివరాలు గోప్యమేనని అనిశా హామీ**

**ఖమ్మం, 24 నవంబర్**
ఖమ్మం జిల్లాలో లంచం తీసుకుంటూ సహాయ కార్మిక అధికారి కర్నె చందర్ అనిశా (అవినీతి నిరోధక శాఖ) అధికారులకు పట్టుబడ్డారు. తన తండ్రి మరణానికి సంబంధించిన లబ్ధిదారుడు దరఖాస్తును ఉన్నతాధికారులకు పంపించేందుకు, అంత్యక్రియల ఖర్చులుగా మంజూరు అయ్యే లక్షా ముప్పై వేల రూపాయలు పొందే ప్రక్రియను వేగవంతం చేయాలంటే లంచం ఇవ్వాలని ఫిర్యాదుదారుని బెదిరించినట్లు అనిశా వెల్లడించింది. దరఖాస్తు పంపే ప్రక్రియలో సహకరిస్తానని చెప్పి రూ.15 వేల లంచం స్వీకరించే సమయంలోనే చందర్‌ను అధికారులు రంగెహస్తం పట్టుకున్నారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కింద ఈ ఆర్థిక సహాయం అందుతుండగా, అర్హత ఉన్నవారిని ప్రయోజనం చేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగినట్లయితే



వెంటనే అనిశా టోల్ ఫ్రీ నంబర్ 1064 కి కాల్ చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా 9440446106 కు, ఫేస్‌బుక్ మరియు ఎక్స్ వేదికల ద్వారా కూడా ఫిర్యాదులను నమోదు చేయవచ్చని శాఖ తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని కూడా హామీ ఇచ్చింది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత..



**యాదాద్రి జిల్లా:వలిగొండ తొవ్వ ప్రతినిధి: నవంబర్ 24**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం లో భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు రూ.33000 ను ఆవుల సాయి మల్లు కుమారుడు ఆవుల శివకుమార్ కు గ్రామ పెద్దలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ,

అరూరు రజక సంఘం అధ్యక్షులు వెలిమినేటి సంతోష్ కుమార్, హై స్కూల్ మాజీ చైర్మన్ జినుకల మల్లేశం, ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల అంజయ్య, జిల్లా యువజన నాయకులు కొయ్యగూర మధు, పాల్గొన్నారు.

## దీపం అంటుకొని ఇంట్లో వస్తువులు దగ్ధం

**అమ్మాపురంలో ఘటన**



**తొర్రూర్,నవంబర్ 24:**
దీపం అంటుకొని ఇంట్లో వస్తువులు దగ్ధం అయినా ఘటన తొర్రూర్ మండలం అమ్మాపురంలో సోమవారం జరిగింది. బేడ బుడగ జంగాల కాలనీకి చెందిన కడెం మల్లికంబ దేవుడికి పూజ చేస్తున్న క్రమంలో దీపం వెలిగించింది. ప్రమాదవశాత్తు దీపం అంటుకొని ఇంట్లోని నగదు,బట్టలు, కాగితాలు,బీరువా,బియ్యం వంటి విలువైన వస్తువులు కాలి బూడిద య్యాయి. వీటి విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుందని బాధితురాలు తెలిపారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని భాధిత మహిళ విజ్ఞప్తి చేస్తుంది.

## డీసీసీ అధ్యక్షురాలిని కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. భూక్యా ప్రవీణ్ నాయక్




**బయ్యారం,తోవ్వ,నవంబర్ 24**
మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డాక్టర్ భూక్యా ఉమా మురళినాయక్ ని నియమించిన సంగతి తెలిసిందే. దీంతో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ దంపతులు స్వప్న,కుమార్తెలు హర్షిని,హాసిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేడి గోపాల్ దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 24**
రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన మేడి గోపాల్ దశదినకర్మకు సోమవారం మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించి, కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు, రైతు విభాగం మండల అధ్యక్షుడు జంగిలి నరసింహ, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కోళ్ల కిషన్, నాయకులు పోనుగుటి శ్రీనివాసరావు, బందెల నరసింహ, మేడి రాజు, బందెల లింగస్వామి, భైరబోయిన వీరస్వామి, మల్లె పోయిన వెంకన్న, మేడి యాదయ్య, కోళ్ల కిష్టయ్య, మేడి రామచంద్రం పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి చేసిన వృద్ధ దంపతులు



**యాదాద్రి జిల్లా:భువనగిరి: తొవ్వ ప్రతినిధి:నవంబర్ 24**
ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్స్ ధర్మ రమణమ్మ సోమిరెడ్డి దంపతులు, తాము కని పెంచి పెద్ద చేసిన కొడుకులు తమ బాగోగులు పట్టించుకోవడం లేదని, జీవన భృతి కూడా ఇవ్వడం లేదని, న్యాయం చేయాలని వారు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హను మంతరావు కు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు. తాము కష్టపడి సంపాదించిన సుమారు 12 ఎకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా పంపిణీ చేసామని , అట్టి భూమిని తిరిగి మా పేరు మీదకు మార్చాలని వారు కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ ఇటీవల వలిగొండ మండలం అరూరు కు చెందిన సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్కరించి, కొడుకుకు చేసిన గిఫ్ట్ డీడ్ రద్దు చేయడంతో వారు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. అలాగే మా సమస్య కూడా పరిష్కరించి ,మా భూమిని మాకు ఇప్పించాలని వారు కలెక్టర్ ను కోరారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146